దూరాగతం

చక్రవర్తి



రామచంద్రం అతని భార్య వినత బృందావన హోటల్లో ఫ్యామిలీ రూంలో కూర్చుని కాఫీ తాగుతున్నారు వినత చాలా చిరాగ్గా వుంది ముఖం ముటముటలాడుతోంది రామచంద్రం నిస్సహాయంగా ఆమె వంక చూస్తూ తన కప్ కాఫీ 'సిప్' చేస్తున్నాడు

సర్వర్ గదిలోనికివచ్చి 'బిల్' యివ్వబోయాడు

రామచంద్రం అతని వంక సూటిగా చూచి 'యింకో రెండు కప్పులు వేడి కాఫీ తీసుకురా బాగా 'బిసి'గా వుండాలి' అన్నాడు సెర్వర్ అతని 'కన్నడం' మాట వాడకానికి నవ్వుకుంటూ బయటకు వెళ్లిపోయాడు

వినత భర్త వంక చూచింది

'అంతే కాఫీ యిచ్చి కాలయాపన చేయాలని చూస్తున్నారు' అంది రామచంద్రం వీపుమీద కొరడాతో కొట్టినట్టు బాధ పడ్డాడు

'ఏం చేయమంటావు వినత నీ మనస్సులో యేం వుందో స్పష్టంగా చెప్పరాదూ, ఇట్లా నన్ను ఏడిపించకపోతే' అన్నాడు

'మరీ అంత బిగ్గరగా మాట్లాడకండి ఎవరేనా వింటారు '

'విన్నా ఫరవాలేదు వాళ్లకు అర్థం కాదు ఇక్కడంతా 'కన్నడం ' ఇంతకూ నువ్వు అనేదేమిటి చెప్పు–'

'హనీమూన్ అంటే ఎంతో ముచ్చట పడ్డాను ఎంతసేపూ పార్కులు హోటళ్లు తప్ప యింకేం చూపించటం లేదు మీరు '

రామచంద్రం ఏమీ బదులు చెప్పలేదు వినత వంక చూస్తూ వుండిపోయాడు– కొన్ని క్షణాలు తను యేం చేస్తే ఆమెకు తృప్తి కలుగుతుందో అతని కేమీ అర్థం కాకుండా పోతోంది

వాళ్లిద్దరికీ పెళ్లి అయి పదిహేను రోజులయింది మూడు నిద్రల తతంగం కాగానే రామచందం 'హనీమూన్' అంటూ ప్రయాణం కట్టించాడు ఉద్యోగానికి రెండు నెలలు సెలవు తీసుకున్నాడు ఈ అరవై రోజులూ దేశమంతా యిష్టం వచ్చినట్లు తిప్పి యేం కావాలంటే అదంతా చూపిస్తానన్నాడు డబ్బు కోసం వెదుక్కోనవసరం లేకుండా ముందే జాగ్రత్త పడ్డాడు

రామచంద్రం ముదిరిపోయిన బ్రహ్మచారి

అయినా బలహీనుడు కాదు మంచి ఉద్యోగం వుంది జీవితంలో యేదో బరువులూ బాధ్యతలు వుండడంవల్ల కాస్త ఆలస్యంగా పెళ్లి చేసుకున్నాడు అంతకంటే యింకేంలేదు వినతను చూచి ప్రేమించి ఆమెచేత కూడా ప్రేమించబడి మరీ పెళ్లి చేసుకున్నాడు పెళ్లికి రెండు నెలలను ముందే ఇద్దరూ సినిమాలకు షికార్లకూ వెళ్లారు ఇద్దరికీ ఇష్టం అయిన మీదటే 'పెళ్లి చేసుకుంటే తప్పకుండా సుఖ పడతాం' అన్న అభిప్రాయం యేర్పడిన తరవాతనే పెళ్లి చేసుకున్నారు

వినత ఎక్కువ చదువుకున్న మనిషి కాదు

స్కూల్ ఫైనల్‌తోనే చదువు ఆపేసింది అన్నగార్లు పెళ్లి చేయలేకపోవడం వల్ల, పదేళ్లపాటు మొగుడి కోసరం కలవరిస్తూ యింట్లోనే కూచుండిపోయింది ఆలస్యం అయిన కొద్దీ ఆరాటం ఎక్కువవుతూ వచ్చింది చివరకు రామచంద్రం దొరికిన తర్వాత యింక తన జీవితానికి యేమీ ఫరవాలేదనే ధైర్యం, భరవసా యేర్పడినాయి ఏమీ పనిలేకుండా యింట్లోనే కూర్చుండిపోయింది గనుక ఆ అమ్మాయికి 'హనీమూన్' అంటే ఎన్నోఊహాలు– ఆశలు వున్నాయి ఇవన్నీ యేమిటోకూడా వివరంగా ఆమెకు తెలియవు కాని ఏదో జరగాలి ఇన్నాళ్ల నుంచి అనుభవంలోనికి రానిదీ, మనసుకు బాగా 'ఎక్సయిట్' చేసేది ఏదో జరగాలి ఎంతసేపూ తీర్చిదిద్దినట్లున్న రోడ్లూ, అడుగు అడుగుకూ ఎదురయే పచ్చని పార్కులు ఈ 'ఎక్సయిట్‌మెంట్'ను తీర్చడంలేదు ఇంకా యేదో చూడాలి ఏవేవో కలవరింతలు వాటి రూపం యెలా వుంటుందో ఊహకు కూడా అందదు ఈ పరిస్థితిలో ఆమె రాను రాను చికాకు పెంచుకుంటూపోతోంది

రామచంద్రానికి తన మనస్థితి యిదీ అని రకాలున చెప్పలేక ఉక్కిరిబిక్కిరి అవుతోంది రామచంద్రం–పాపం — ఓపికగా భరిస్తున్నాడు

'మైసూరంతా చూచాము నీకు విసుగు అనిపించేదాకా తిప్పాను బృందావనం గార్డెన్స్‌లో యిష్టం వచ్చినట్లు పరుగులు తీశాం వంతెనల మీద ఆడుకున్నాం, చిన్న పిల్లలలాగ ఇప్పుడు బెంగుళూరు చూడడం మొదలుపెట్టాం 'లాల్ బాగ్' అంతా తిరిగామా ? కబ్బన్‌పార్క్‌లో మన కళ్లు పడని గడ్డిమొక్క లేదు ఇంకా రెండునెలలు టైముంది నీకు యేం కావాలంటే అది చూడవచ్చును నీ మనసులో యేముందో చెప్పు ? ఊరికే చిరాకు పడకు నేనూ చిరాకు పడడం ప్రారంభిస్తే మన 'హనీమూన్' అంతా నాశనం అయిపోతుంది–' అన్నాడు రామచంద్రం, ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ

వినత నింపాదిగా వింది 'నిజమే' అనుకుంది కూడా

రామచంద్రం చేతులు ఆమె భుజంమీద పడి కిందకు జారుతున్నాయి

'ఉస్ సర్వర్ వస్తాడు—'

రానే వచ్చాడు పొగలు కక్కుతున్న కాఫీకప్పులు రెండు వాళ్ల ముందు ఉంచాడు ఎక్కువ సేపు అక్కడ తారట్లాడకుండా బయటకు పోయాడు

రామచంద్రం ఆమె వొళ్లో చేయి వేశాడు

'నీకేం కావాలో చెప్పు వినత!' అన్నాడు—లాలనగా

వినత అతనికి దగ్గరగ జరిగి కుడిబుగ్గ ముద్దు పెట్టకుంది

ఆవేశంతో— మాట్లాడలేక పోతోంది అనుకున్నాడు రామచంద్రం

'బెంగుళూరంతా తిరగడం అయినాక—శ్రావణ బెళగూళ తీసుకు వెడతాను అక్కడ జైన స్తూపాలు వున్నాయి గోమటేశ్వరస్వామి దేవాలయం' అంటూ యింకా యేమేమో చెబుతున్నాడు వినతకు పిక్చర్ పోస్ట్‌కార్డ్సులో 'దిశమొల' విగ్రహం మనసుకు వచ్చింది బుగ్గలు ఎరుపెక్కినాయి రామచంద్రం లోకి మరింతగా వొరిగి పోయింది

ఇద్దరూ కాఫీ తాగారు

'ఏదయినా సినిమాకు వెడదామా?' అన్నాడు రామచంద్రం వెంటనే 'రూం'కు వెళ్లిపోదామని చెబితే ఆమెకు కోపం వస్తుందని బాగా తెలుసు తనకు 'మామూలు సినిమాలు వద్దు అక్కడా పార్కులూ, పరుగులు తీయడాలేగా—' అంది వినత

రామచంద్రం ఆమెవంక తీరుబడిగా చూచాడు అతని మనసులోకి ఒక ఆలోచన వచ్చింది ఆమెతో చెప్పకుండా ఆమెను అక్కడకు తీసుకువెళ్లాలి చూద్దాం — యేం చేస్తుందో — అనుకున్నాడు

ఆమెను యిదివరకే 'బార్'కు తీసుకువెళ్లాలని ఆలోచన వచ్చింది అతనికి ముందుగా ఆమెతో చెప్పాడు ఆమె అంగీకరించలేదు తను తాగనన్నది కాక రామచంద్రం కూడా ఒక్క చుక్కయినా పుచ్చుకోవటానికి వీలులేదని ఖచ్చితంగా చెప్పేసింది అందువల్ల రామచంద్రం జీవితంలో యింతవరకూ అప్పుడప్పుడూ అనుభవిస్తూ వచ్చిన 'థ్రిల్' కూడా అతనికి లేకుండాపోయింది అందుచేతనే ముందుగా చెప్పకుండా యిప్పుడు తన మనసులోకి వచ్చిన ఆలోచనను కొనసాగించాలనుకున్నాడు

'నేను లేకుండా వుంటే, మీరు బాగా విచ్చలవిడిగా తిరిగేవారు కదూ బెంగుళూరంతా? ఇప్పుడు మీకు నేను గుదిబండనయినట్లున్నాను' అంది, వినత అతను యింతసేపూ యేం ఆలోచిస్తున్నాడో అర్థంకాక

'అలాంటి మాటలు అంటే నీకు సంతోషమా, వినతా? నా మనసు నీకు తెలియదా?' కసిగా ఆమె భుజం నొక్కుతూ అన్నాడు

'మరి యేమిటి ఆలోచిస్తున్నారు? ఇదివరకు బెంగుళూరు లనేకసార్లు వచ్చానన్నారుగదూ! ఎక్కడ యేం వుంటుందో మీకు తెలియదా? ఏది ముఖ్యంగాచూడాలో మీకు తెలియకుండా వుంటుందా? నా ముందు అమాయకత్వం నటించాలని ఎందుకు తాపత్రయ పడతారు?'

ఆమె ఉద్దేశ్యం యేమిటో అతనికి అర్థం కాలేదు ఒక్క క్షణంలో వున్నట్లు మరుక్షణంలో వుండదు — ఆమె ప్రకృతి

'మరి పద నిన్ను కాబెరేకు తీసుకు వెడతాను' అన్నాడు ఉన్నట్లుండి

'దిసిమొలల డ్యాన్సులు చూడటానికా? నాకేం అక్కర్లేదు'

'జపాను పిల్లలు మనదేశం వాళ్లుకాదు'

'ఏం వొద్దులెండి పొట్టిగా గున్నఏనుగులలా వుంటారు ఒంటిలో కండతప్ప యింకేం వుండదు బాడీతో డ్యాన్సులుచేసి చివరకు అదీ విప్పి ఎడేస్తారు నాకు అసహ్యం—' అంది వినత

అతనికి చిరాకు కలిగింది ఆమెను సుఖపెట్టాలని ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నాడు తను! ఇదంతా ఎందుకూ పనికి రాకుండా పోతోంది

రామచంద్రం యేదో నిశ్చయించుకున్నవాడి మొస్తరుగా ముఖం పెట్టి 'నువ్వు యిక్కడే కూర్చుని వుండు ఇప్పుడే వస్తాను—' అంటూ ఆమె అనుమతి కోసం ఎదురు చూడకుండా గదిలోంచి వెళ్లిపోయాడు వినత అతను వెళ్లిన వెనకనే చూస్తూ ముసిముసిగా నవ్వుతుంది ఈమారు అతను యేదో చేసేట్లే వున్నాడు ఏం చేస్తాడో చూడాలి—అనుకుంది!

రామచంద్రం హోటలు దాటి బయటకు వచ్చాడు

మహాత్మాగాంధీ రోడ్డుమీద రకరకాల నియాన్ బల్బులు వెలిగిపోతున్నాయి రోడ్డు క్రాస్ చేసి అవతలకు వెళ్లాడు ఎవరో మధ్య వయసు అతను అడ్డం వచ్చాడు 'సర్' అన్నాడు ఏమిటన్నట్లు చూచాడు రామచంద్రం

'అమ్మాయిలు కావాలా సార్?'

'అక్కర్లేదు నేను ఫేమిలీతోనే వచ్చాను'

'పోని అబ్బాయిలు?'

'ఊహూ—'

'ఫ్రెంచి ఫిల్ములు మంచివి వున్నాయి—చూస్తారా?'

ప. జర్మనీలో రాట్నంపై నూలు!

పశ్చిమ జర్మనీ వంటి ప్రముఖ పారిశ్రామిక దేశంలో ప్రజలు మళ్లీ రాట్నాలపై నూలు వడకడం ప్రారంభించారు కృత్రిమ వాతావరణానికి, ఫ్యాక్టరీల దుస్తులకు అలవాటుపడిన ప్రజల్లో మార్పేదో సంభవించి చేనేత ఉత్పత్తులను వాడడం ప్రారంభించారు ముడినూలుతో అల్లిన స్వెట్టర్లకు గిరాకీ ఏర్పడుతున్నది రాట్నంపై నూలు ఒడకటం చాలామందికి హాబీగా మారింది పగలంతా ఫ్యాక్టరీలలో కష్టపడి పనిచేసిన ప్రజలకు యిది గొప్ప మార్పుగా కన్పిస్తున్నది ఈ ఉద్యమం ఇప్పట్లో ఆగిపోయే సూచనలు కూడా లేవు దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన తరువాత కుటీర పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి అవి ఇప్పుడిప్పుడే మరల చిగురిస్తున్నాయి

రామచంద్రం ఒక్క క్షణం ఆలోచించాడు 'ఎంత?' అని అడిగాడు

'మనిషికి యాభై'

ఇద్దరూ రోడ్డు వారకు వెళ్లి బేరంలోకి దిగారు

'ఇక్కడనుంచి టాక్సీలో వెళ్లాలి మూడు మైళ్ళు మొత్తం అంతా గంట లోపులో అయిపోతుంది యాభయి యేమీ ఎక్కువ కాదు నిజంగా బొమ్మలు చూచాక మీరే మరో యాభై యిస్తారు అంత బాగా వుంటాయి—' అన్నాడు ఆ మనిషి

'అదంతా నాకు తెలుసు కరెక్టు బేరం చెప్పు ఊరికే ఆలస్యం చేయకు' అన్నాడు రామచంద్రం

'అయ్యా! యిందులో సాకు వొచ్చేది అయిదు రూపాయిలు కావాలంటే మీరే స్టూడియో అతనితో బేరం చేసుకోండి నేను టాక్సీలోవచ్చి చూపిస్తాను

ఇన్నిసార్లు బేరం చేస్తూ కూచోవడం ఇష్టంలేదు అందులోనూ వినత ముందు యిలా బేరాలు చేస్తుంటే ఆమె యేమనుకుంటుంది, తన గురించి?

'మిస్టర్ ఊరికే కాలయాపన చేయకు ఇద్దరం వచ్చి చూస్తాము అన్ని ఖర్చులు కలుపుకొని డెబ్బయి రూపాయలు తీసుకో''

అతను అయిష్టంగానే నసుగుతూ, కనీసం అట్లా నటిస్తూ, అంగీకరించాడు

'అమ్మగారిని తీసుకురండి నేను గుమ్మం ముందుకు టాక్సీ తీసుకువస్తాను' అంటూ పరుగు తీశాడు అతను

రామచంద్రం హోటల్‌లోకి వచ్చి వినతను బయలుదేరమన్నాడు

'ఎక్కడికి?'

'ఉష్! అట్లా అడగకూడదు అంతా రహస్యం' అంటూ ఆమె బుగ్గ గిల్లాడు

'బుగ్గ గిల్లగానే సరిపోయిందా —' అంటూ హమ్ చేసింది వినత పాట ధోరణిలో

'సరిపోలేదూ?' అంటూనే రామచంద్రం ఆమె చేయి పట్టుకుని గబగబ హోటలులోంచి రోడ్డుమీదకు లాక్కువచ్చాడు

టాక్సీ రెడీగావుంది 'అతను' కిందకు దిగి డోర్‌తీసి రోడ్డువారగా నిలుచున్నాడు

'రా, వినతా' అంటూ రామచంద్రం ముందు ఆమెను వెనుక సీట్లో కూర్చోబెట్టి తను పక్కనే కూర్చున్నాడు

'అతను' తలుపు బలంగావేసి ముందు డ్రైవర్ పక్కన కూర్చున్నాడు కారు బయలుదేరింది

'ఎక్కడికో చెప్పరూ?' అంది గోముగా వినత, రామచంద్రం చెవిలో నోరు పెడుతూ

రామచంద్రం ఆమెను భుజం కిందుగా నొక్కేస్తూ 'నువ్వే చూద్దువుగాని' అన్నాడు

వినత కళ్లలో ఆశ్చర్యం, కొద్దిగా తృప్తి అమరినాయి

భర్తవంక అనునయంగా ప్రీతిగా చూసింది

రేర్‌వ్యూ మిర్రర్‌లోంచి డ్రైవర్ చూస్తున్నాడేమో అన్న యోచన లేకుండా రామచంద్రంచేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని ముద్దు పెట్టుకుంది అతని చేతులు ఆమె చేతుల్లో ఆగలేదు

'అంత ఆత్రం పనికిరాదు మనం భార్యాభర్తలం' అంది వినత, లతని చెవిలో

రామచంద్రానికి ఆ మాటకు కాస్త సిగ్గు

అనిపించింది ఎట్లాగయినా వినత దగ్గర పెద్ద మనిషి తరహా వుంది— అనుకున్నాడు కాస్త దూరంగా జరిగి కూర్చున్నాడు

టాక్సీ ఎటో వెడుతోంది బయటకు చూచాడు రామచంద్రం

నగరంలో యే ప్రాంతంలో వున్నారో అతనికి అర్థం కాలేదు

ఓ చిన్న సందులోంచి వెడుతోంది టాక్సీ ఆ సందు చివర ఆగిపోయింది

'అతను' ముందు కిందికి దిగాడు

టాక్సీ బిల్లు చెల్లించి వేశాడు

వెనక 'డోర్' తెరిచి 'దిగండి సార్' అన్నాడు

రామచంద్రం, అతని వెనక వినత టాక్సీలో నుంచి దిగారు

టాక్సీ వెనక్కు వెళ్ళిపోయింది టాక్సీ బాగా దూరం వెళ్ళి సందు మలుపు తిరిగిపోయిన తర్వాత అతను నాలుగడుగులు ముందుకు వేశాడు ఇద్దరూ అతన్ని అనుసరించారు ఇంకో నాలుగు ఇళ్ళు దాటిన తర్వాత ఓ పెంకుటింట్లోకి తీసుకువెళ్ళాడు వినత ఆ చిన్న యింటిలోకి అడుగు వేయటానికి జంకుతూంది 'ఏమిటి యిదంతా?' అన్నట్లుగా భర్తవంక చూసింది ఫరవాలేదు నడవు—అన్నాడు అతను

నడకతో నాలుగు అడుగులు వేసిన తర్వాత పెద్ద హాలు వచ్చింది ఎదురుగా పెద్ద స్క్రీన్ నాలుగయిదు సోఫాలు వేసి వున్నాయి అతను ఇద్దర్నీ ఒక సోఫాలో కూర్చోబెట్టి తను లోపలకు వెళ్ళాడు

రెండు నిమిషాల్లో మరో వ్యక్తిని తీసుకు వచ్చాడు అతన్ని రామచంద్రానికి పరియంచేసి 'మరి నేను సెలవు తీసుకుంటాను నా డబ్బు యిప్పించే యండి—' అన్నాడు రామచంద్రం అతనికి ముందు ఒప్పందం చేసుకున్న ప్రకారం డెబ్బయి రూపాయలూ యిచ్చేశాడు 'అతను' నమస్కారం చేసి వెళ్ళి పోయాడు

రామచంద్రం కూర్చున్న చోటనే యిబ్బందిగా కదులుతూ 'యింకా యెవరయినా రావాలా? ప్రారంభం చేస్తారా?' అన్నాడు స్టూడియో ఆసామీని

'ఎవరి కోసరమూ చూడనక్కలేదు ఈ 'షో' మీ కిద్దరికీ ప్రత్యేకం' అంటూ అతను లైట్స్ ఆఫ్ చేశాడు

వినత రామచంద్రానికి దగ్గరగా జరిగి కూర్చుంది ఆమెకు యేం జరగబోతోందో పూర్తిగా అవగాహన అయే లోపుగానే ప్రొజెక్టర్ ఎక్కడ నుంచో పని చేయడం ప్రారంభించింది ముందుగా వున్న తెరమీద వెలుగు పడింది సినిమా బొమ్మలు కనిపించసాగాయి ఆ కనువెలుగులో వినత రామ చంద్రం ముఖంలోకి గుచ్చి చూచింది ఆమె ముఖంలో సంతోషం పెల్లుబికి వస్తూ వుండడం రామచంద్రం గమనించాడు

తెరమీద వరుసగా బొమ్మలు వస్తున్నాయి

మొదటి ఫిలిం పూర్తయింది

ఇద్దరమ్మాయిలూ — ఒక ముసలాయన! ఆయనను ఇద్దరు పడుచు అమ్మాయిలూ చీల్చుకు తినేట్లుగా నటించారు పాపం ముసలివాడు యిద్దరి మధ్య ఉక్కిరి బిక్కిరి అయిపోతూ వున్నాడు అమ్మాయిలు అతన్ని పోటీ పడినట్లుగా తమ వయిపు లాక్కుంటున్నారు అతను బొమ్మ మాదిరి యెవరి 'లాగుడు' యెక్కువయితే అటు ఊగుతున్నాడు వినత నవ్వు ఆపుకోలేకపోయింది

'బాగుందా?' అని అడిగాడు రామచంద్రం

'తమాషాగా వుంది ఇంకా ఎన్ని ఫిలింలు చూపిస్తారు?'

'యింకో రెండు'

'డెబ్బయి రూపాయలా? చాల దండుగ మీకు డబ్బు విలువ యేమీ తెలియడంలేదు'

'పోనిద్దూ యిక్కడ కూడా డబ్బు గొడవేనా? నీకు ఎక్సైట్‌మెంట్ కావాలి అందుకోసం ముందు చెప్పకుండా తీసుకువచ్చాను'

'మీరు యిలాంటివి చాలా చూచేవారా? యిది వరకు'

'ఎప్పుడూ చూడలేదు ఇప్పుడు నీ కోసం చూస్తున్నాను' అన్నాడు రామచంద్రం, నమ్మ మన్నట్లు ఆమె ముఖంలోకి దీనంగా చూస్తూ

రెండో ఫిలిం మొదలయింది

వినత ఉత్సాహంగా ముందుకు జరిగి చూస్తోంది

రామచంద్రానికి మనసులో ఆనందంగా వుంది ఈ పూటకు 'వినత'ను 'మూడ్'లోకి తీసుకురాగలిగి నందుకు అతనికి ఎంతో ఉత్సాహంగా వుంది

తెరమీద బొమ్మలు వస్తున్నాయి

ఓ యువకుడు — అతని ముఖం కనిపించడం లేదు, నెత్తిమీద టోపీవల్ల అదీకాక 'క్లోజప్' యివ్వడంలేదు — అతనికి కెమెరామన్

రోడ్డుమీద నడుస్తున్నాడు యువకుడు వడివడిగా నడుస్తున్న అతని కాళ్లను మాత్రమే చూపుతోంది కెమెరా దారిలో ఒక అమ్మాయిని కలుసుకున్నాడు ఆమెతోపాటు ఆమె గదికి వెళ్ళాడు ఇద్దరూ పద్మముదనంలో వున్నారు ఒకళ్లనొకళ్ళు ఆలింగనం చేసుకోవడంలోను, ముద్దులుపెట్టు కోవడంలోను మునిగిపోయారు కొంతసేపు అంతా సరదాగా వుంది ఎన్నోపోజుల్లో కౌగలింతలు, చుంబనాలు — వినతకు ఎంతో ఉత్సాహంగావుంది ఆమె చేతుల కదలికవల్ల ఈ విషయం తేలికగా అర్థం చేసుకుంటున్నాడు రామచంద్రం ఆమె ముఖం వివరంగా చూపిస్తున్నాడు యిప్పుడు తెరమీద రామచంద్రానికి అనిపించింది, ఈ ముఖాన్ని యిది వరకు ఎక్కడో చూచానని దాదాపు యిరవయి సంవత్సరాల క్రితం! పాత జ్ఞాపకాలు అతడి మెదడులో కదలబారుతున్నాయి టెలిఫోన్‌మీద బొమ్మ పెద్దమంచంమీద డన్‌లప్ పరుపు అద్దాలు, అలంకారాలు ఆ అమ్మాయి తన దుస్తులు తీసేస్తోంది ఒక్కొక్కటే జాగ్రత్తగా మడతపెట్టి పక్కనున్న టేబుల్‌మీద పడేస్తోంది తరువాత పక్క సరిచేయడానికి అటూ యిటూ వంగుతోంది ఆమె ప్రతి కదలికలోను శరీరంలోని వంపులు మరింత స్పష్టంగా కనిపిస్తూ కితకితలు పెడుతున్నాయి నోరు పూరిస్తున్నాయి యువకుడికి తన వంపులన్నీ చూపించాలని ఆమె ప్రయత్నం చేస్తున్నట్లుంది యువకుడు మాత్రం తన ముఖాన్ని కెమెరాకు అడ్డంగా తిప్పి నిలబడ్డాడు ఆమె అతని దుస్తులు విప్పడంలో కూడా సహకరిస్తోంది బనీను విప్పి వీపు నిమురుతోంది అతని వీపుమీద — కుడి భుజంపైని పెద్ద పుట్టుమచ్చ అప్పటికిగాని రామచంద్రానికి ఆ సన్నివేశం యేమిటో గుర్తుకు రాలేదు కళవెళపడ్డాడు

వినత అంటోంది — 'ఈ విచ్చలవిడిగా తిరిగే మనుషులు యెక్కడ దొరుకుతారో వీళ్లకు?'

'మరీ బూతుగావుంది ఆమె పక్కావ్యభిచారిణి అయివుండాలి లేకపోతే యింత ప్రదర్శనకు ఒప్పుకోదు పరమబోకు— అనుకుంటాను'

— మళ్లీ వెంటనే యేదో గుర్తు తెచ్చుకుని యిబ్బందిగా ముందుకు జరిగాడు

'మరీ చెత్తగా వుంది యింక వెళ్లిపోదాం పద—' అన్నాడు వినతతో

వినత లేవలేదు 'మీకేమన్నా మతి పోయిందా? ఎంత డబ్బు యిచ్చాం—' అంది దృష్టి తెరమీదే వుంచి

తెరమీది అమ్మాయి అతన్ని పూర్తిగా వివస్త్రుడిని చేసింది గట్టిగా కౌగలించుకుంటోంది ఆమెకు ఇరవై సంవత్సరాల కంటే వుండవు

'పోదాం పద ముందు ముందు యింకా పచ్చిగా వుంటుందేమో! చూడలేము పద వినతా' దాదాపు ప్రార్థిస్తున్నట్లుగా అన్నాడు

'ఊహూ—' వినత నిశ్చయంలో ఎటువంటి మార్పు రాలేదు

తెరమీద యువకుడు యింకా వెనక్కి తిరిగే వున్నాడు

ఆమె క్షణం పాటు అతన్ని వదిలి ముందుకు కదిలింది యాదృచ్ఛికంగా అన్నట్లు అతను 'కెమెరా' వంక చూచాడు అతని ముఖం తెరమీద విశాలంగా కనిపిస్తోంది

'భగవాన్!' అంది కెవ్వున వినత

రామచంద్రం నీరసపడిపోయాడు

బాంబు పేలింది ఇంక అతను చేయగలిగింది యేమీ లేదు

'మీరా?' అంది వినత—అతని వంక అసహ్యంగా చూస్తూ

అంత చీకట్లోనూ ఆమె ముఖంలో అసహ్యం కొట్టవచ్చినట్లుగా అగుపిస్తోంది— రామచంద్రానికి

'అవును నేనే యిరవయి యేళ్ల కిందట' అన్నాడు రామచంద్రం అతని గొంతు ఎక్కడో గోతిలోనుంచి— నూతిలోనుంచి వస్తున్నట్లుంది

'ఏమిటీ విపరీతం! అసహ్యం అనిపించటం లేదూ? మీరు చాలా గ్రంథసాంగులన్నమాట!' అంది ఆమె

అతనేమీ జవాబు చెప్పలేదు

'ఎందుకట్లా చేశారు? చెప్పండి అబ్బ నాకు డోకు వచ్చేట్లుగా వుంది మీ ముఖం ఎట్లా చూడను?'

'ఇరవయి యేళ్ళ కిందటి మాట వినతా! అందుకనే— యిందాకే వెళ్లిపోదాం అన్నాను నువ్వు వినలేదు,'

'వాళ్లు మీకు బాగా డబ్బు యిచ్చారా?'

'ఆమెకు యిచ్చారు అయిదు వందలు ఆమెకు అత్యవసరంగా డబ్బు కావలసి వచ్చింది అందుకని